ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 వరంగల్ రూరల్

గురువారం 17, ఆగస్టు 2017

సర్వం.. ట్యాగింగ్ మయం

సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను నిలిపేందుకు వినియోగిస్తున్న వైజ్ఞానిక మాధ్యమం జియో ట్యాగింగ్. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ సాంకేతిక ప్రక్రియను వినియోగించని ప్రభుత్వ శాఖ లేదంటే అతిశయోక్తి కాదు. ఉపాధిహామీ పని, హరితహారం మొక్కలు, మిషన్ కాకతీయ చెరువులు, ప్రభుత్వ భూములు ఇలా ప్రతీచోటా జియో ట్యాగింగ్ జరుగుతోంది. సర్కారు వెచ్చించే ప్రతీ పైసాకు సంబంధించిన పని ఫొటోలు, వివరాల రూపంలో ఆన్‌లైన్‌లో నిక్షిప్తమయ్యేందుకు ట్యాగింగ్ దోహదపడుతోంది. ఈ పరిజ్ఞానం వినియోగం విరివిగా జరుగుతున్న వైనంపై కథనమిది.

- పరకాల

సెంటర్‌స్ప్రెడ్‌లో..

- జియోట్యాగింగ్‌తో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత..
- ఫొటోలు, రూట్ మ్యాప్‌లతో సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో నిక్షిప్తం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5వేల చెరువుల ట్యాగింగ్ పూర్తి



టెక్స్‌టైల్ పార్క్‌కు నేడు దక్షిణ కొరియా ప్రతినిధుల రాక 8

గుడుంబా రహిత ఉమ్మడి జిల్లాగా మారుస్తాం..



ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సభర్వాల్

వరంగల్‌లో ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం 7

ప్రజల ప్రశంసలే రివార్డులు

వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు



20

ముందస్తు టీకా.. ఆరోగ్యానికి.. రక్ష



- నేటి నుంచి మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ల పంపిణీ
- తిరుమలగిరి కస్తూర్బా గాంధీ స్కూల్లో ప్రారంభించనున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

జిల్లాలో రూ.2.50 కోట్ల చేపపిల్లల పంపిణీ



మత్స్యశాఖ సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నాణ్యత లేని చేపపిల్లలను తిరస్కరించండి

మత్స్య కార్మికుల అవగాహన సదస్సులో కలెక్టర్

వరంగల్ రూరల్: చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో చేపపిల్లల నాణ్యతను పరిశీలించి నిబంధనల ప్రకారం లేని చేపపిల్లలను తిరస్కరించాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. బుధవారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు చేపపిల్లల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ చేపపిల్లల పెంపకానికి 741 అనువైన రిజర్వాయర్, చెరువులు, కుంటలను గుర్తించామన్నారు. జిల్లాలో 2 కోట్ల 50 లక్షల 35 వేల చేప పిల్లలను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. ఉచిత చేప పిల్లలను 100 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నామన్నారు. పంపిణీలో సమస్యలు తలెత్తకుండా అలాగే చేపపిల్లల నాణ్యతను పరిశీలించేందుకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల, అధికారులతో కమిటీలు వేస్తామని ఈ కమిటీ సమక్షంలో చేపపిల్లల సైజు, చేపపిల్లల రకాలు నాణ్యత ప్రమాణాలను ధృవీకరించుకున్నాక చెరువుల్లో వదులుకోవాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. చేప పిల్లల నాణ్యత పరిశీలన పూర్తి బాధ్యత మత్స్య పారిశ్రామ సహకార సంఘాలదే అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి లబ్ధిదారులందరు సహకరించాలని కలెక్టర్ కోరారు.

సమావేశంలో వరంగల్ అర్బన్, రూరల్ మత్స్యశాఖ అధికారులు సతీష్, నరేష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బుస్సా మల్లేశం, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు హాజరయ్యారు.

'రాష్ట్రస్థాయి అవార్డు రావడం అభినందనీయం'

వరంగల్ రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు ఉద్యోగులకు వారు చేస్తున్న సేవకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులను అందించింది. ఇందులో గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలి గ్రామ పంచాయతీ కార్యదర్శి కూచన ప్రకాష్‌కు రాష్ట్ర ఉత్తమ గ్రామ కార్యదర్శిగా అవార్డ్ రావడం అభినందనీయమని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్‌ను కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో అవార్డ్ పొందిన ప్రకాష్ తో పాటు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శేషు, అర్బన్ జిల్లా అధ్యక్షుడు పాక శ్రీనివాస్, రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వేణుప్రసాద్, జనగామ జిల్లా సహ అధ్యక్షుడు పి.వెంకటరమణ, వీరశం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకాష్‌ను మెచ్చుకున్నారు. ఇది స్ఫూర్తితో మిగతా కార్యదర్శులు గ్రామాల్లో ఉత్తమ సేవలను అందించాలని ఆదేశించారు. ప్రకాష్ ఎలుకుర్తి హవేలిలో 100 శాతం ఇంటి పన్నుల చెల్లింపుతోపాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన విధానం అభినందనీయమని అన్నారు.

ప్రాణహిత నదిలో ఇద్దరు బాలికల గల్లంతు

• పోలీసుల గాలింపు • దొరకని ఆచూకీ



నదిలో బాలికల కోసం గాలిస్తున్న దృశ్యం

మహదేవపూర్: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ప్రాణహిత నదిలో ఇద్దరు బాలికలు బుధవారం సాయంత్రం గల్లంతైనట్లు మహారాష్ట్ర పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లికి చెందిన స్వప్న(15), మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన వెంకటమ్మ(14) అలియాస్ తిరుపతమ్మతోపాటు మరొకరు బట్టలు ఉతుక్కుని, స్నానం చేసేందుకు ప్రాణహిత నదికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు స్వప్న, వెంకటమ్మ నదీ ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు తెలిపారు. కాగా, వీరి కోసం మహారాష్ట్ర పోలీసులు పడవల సహాయంతో జాలర్లు నదిలో గాలిస్తున్నారు. వీరువురు గ్రామాల్లో తిరుగుతూ వంటపాత్రులు అమ్ముకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే బతుకుదెరువు కోసం మహారాష్ట్రలోని సిరొంచ ప్రాంతంలో సంచరించి బుధవారం సాయంత్రం సిరొంచ సమీపంలోని ప్రాణహిత నదీ తీరంలో స్నానం చేస్తూ గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు.

'ఎట్ హోం' వేడుకలు ఏడబాయె..?

ఆసక్తి కనబరచని ప్రజాప్రతినిధులు

వరంగల్ రూరల్, ఆంధ్రజ్యోతి : రాజకీయ నేతల నిరాసక్తత, అధికారుల విముఖత ఓ సంప్రదాయ వేడుకకు మంగళం పాడింది. స్వాతంత్ర్య దినోత్సవం అనంతరం ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉన్నతాధికారులతో సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో 'ఎట్ హోం' అనే కార్యక్రమాన్ని నిర్వహించడం రివాజుగా వస్తోంది. సంప్రదాయంగా వస్తున్న ఈ కార్యక్రమాన్ని వరంగల్ రూరల్ జిల్లా ఉన్నతాధికారులు నిర్వహించలేదు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కూడా పాల్గొనలేనంత బిజీగా ఉండడంతో అధికారులు స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను మమ అనిపించారు. వరంగల్ రూరల్ జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. నర్సంపేట శాసనసభ్యుడు మాధవరెడ్డి గైర్హాజరుకాగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డితోపాటుగా వరంగల్ ఎంపీ దయాకర్ పాల్గొన్నారు. రెండు గంటలపాటు జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా కేంద్రం నుంచి వెళ్లిపోయారు. జాతీయ జెండాను ఎగురవేసిన విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనకు కేటాయించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి.. నేరుగా హైదరాబాద్‌లో గవర్నర్ ఏర్పాటు చేసిన ఏట్ హోం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిపోయారు. దీంతో అధికారులు ఏట్‌హోం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయకుండా చేతులు ఎత్తేశారు.

రెవెన్యూ రహిత గ్రామంగా రాజిపేట

జాయింట్ కలెక్టర్ హరిత

పరకాల రూరల్: మరో పది రోజుల్లో రెవెన్యూ రహిత గ్రామంగా రాజిపేట గ్రామాన్ని ప్రకటిస్తున్నామని జాయింట్ కలెక్టర్ హరిత తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజిపేట గ్రామాన్ని ఎంపికచేసుకొని పరకాల రెవెన్యూ అధికారులు కొద్ది రోజులుగా ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నామన్నారు.

గ్రామంలో 250 భూసమ స్యలు ఉన్నాయని గ్రామస్థులు దరఖాస్తులు చేసుకోగా 214 మంది సమస్యలను పరిష్కరించామన్నారు.

మరో 36 దరాఖాస్తులను రానున్న పది రోజుల్లో పూర్తి చేసి రాజిపేట గ్రామాన్ని రెవెన్యూ రహిత గ్రామంగా ప్రకటిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేందర్‌జీ, పరకాల తహసీల్దార్ పోరిక హరికృష్ణ, ఆర్ఐ శ్రీధర్, డీటి సృజన్, వీఆర్‌వోలు మోహన్, కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహ ప్రతిష్ఠ

వరంగల్ టౌన్: శివ పార్వతుల పుత్రుడు, దేవతల సేనానాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం నేత్ర పర్వం గా భక్తుల నామస్మరణల మధ్య జరిగింది. నగరంలోని కాశిబుగ్గ ఓ సిటీ ప్రాంతంలో గల శ్రీ సీతారామాంజనేయస్వామి హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీచే నూతనంగా దేవాలయంలో ఓం శ్రీ పంచయత సహిత సుబ్రమణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ఉదయం దేవాదాయ ప్రాంగణంలో మహా రుద్రహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూల మంత్ర సహిత యజ్ఞ విగ్రహావనం నిర్వహించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ తౌటం భాస్కర్, భాగ్యలక్ష్మి, వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి పోతన లక్ష్మీనర్సయ్య, వేణు, పి.కోటేశ్వర్, జైపాల్‌రెడ్డి, నర్సింహ, పరమేశ్వర్, అల్లం నందకుమారస్వామి, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

'డీఎస్సీని ఉమ్మడి జిల్లాల పరంగా ప్రకటించాలి'

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్: డీఎస్సీని ఉమ్మడి జిల్లాల పరంగా నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదలోని విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించినట్లు సంఘం ప్రతినిధులు చెప్పారు. ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్‌కు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో పాత జిల్లాల పరంగానే నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కొత్త జిల్లాల పరంగా నోటిఫికేషన్ విడుదల చేస్తే అనేక మంది నిరుద్యోగులు నష్టపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, శ్రీనునాయక్, రవి, నరేష్, నవీన్, కోటేష్, భాను, ప్రత్యూష, సరస్వతి, స్వప్న, మౌనిక, కవిత, కన్నయ్య, సంజన తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీ పీజీ అడ్మిషన్ల గడువు 24

కాళోజీ జంక్షన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ పీజీ కోర్సులైన ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ(ఐసెట్) డిగ్రీ పాసైన విద్యార్థులు ఎలాంటి ఎంట్రెన్స్ లేకుండానే ఆగస్టు 24తేదీ లోపు అడ్మిషన్ల పొందాలని వరంగల్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. ఏదైనా డిగ్రీతో పాటు బీటెక్, బీఫార్మసీ కలిగిన అభ్యర్థులు ఎంఏ పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, సోషియాలజీ, ఇంగ్లీష్ కోర్సులల్లో చేరచ్చునన్నారు. బిటెక్ చేసిన అభ్యర్థులు ఎం ఎస్సీ మ్యాథ్‌లో చేరేందుకు అర్హులన్నారు. వివరాలకు 0870-2511862లో సంప్రదించాలన్నారు.

స్వచ్ఛభారత్ కోఆర్డినేషన్ సమావేశానికి రాజమౌళి

గీసుగొండ: తెలంగాణ ప్రభుత్వం హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛభారత్(గ్రామీణ్) సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడేందుకు జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి గ్రామాభివృద్ధి అధ్యక్షుడు కూసం రాజమౌళికి ఆహ్వానం వచ్చింది. ఈ మేరకు బుధవారం సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని స్వచ్ఛ గ్రామాల ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, పంచాయత్‌రాజ్ గ్రామీణాభివృద్ధి డైరెక్టర్ వికాస్ రాజ్, కమీషనర్ నీతుప్రసాద్, రాష్ట్ర స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ రామ్మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ అకున్ సబర్వాల్

వరంగల్ రూరల్: కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను బుధవారం రాష్ట్ర ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ అకున్ సబర్వాల్ కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్ లో ఆయనను కలిశారు. నగరానికి వచ్చిన అకున్ సబర్వా ల్ అర్బన్ కలెక్టరేట్‌లో ఎక్సైజ్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించడంతోపాటు మీడియా సమావేశం అనంతరం కలెక్టర్‌ను కలుసుకున్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత కలెక్టర్‌ను అకున్ సబర్వాల్ కలువడం ఇది రెండవసారి. నగరానికి అకున్ సబర్వాల్ ఎప్పుడు వచ్చినా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను మర్యాదగా కలుసుకోవడం జరుగుతుంటుందని కలెక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు. కలెక్టర్‌ను స్టేట్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ అకున్ సబర్వాల్‌ను కలువడంలో ప్రత్యేకత ఏమిలేదని అధికారులు పేర్కొన్నారు.

భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి



సంగెంలో పునరావాసం కల్పించాలని ర్యాలీ నిర్వహిస్తున్న అఖిల పక్షం నాయకులు

సంగెం: టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారందరికి పునరావాసం కల్పించాలని సంగెంలో అఖిలపక్షం డిమాండ్ చేసింది. బుధవారం ఇందుకు సంబంధించి తహసీల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికై 1190 ఎకరాలను 123 జీవో ద్వారా సేకరించిందని ఆ భూమిలో పంటలు వేసు

అఖిల పక్షం డిమాండ్

కొని జీవనోపాధి పొందే రైతుల కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. పని చేసుకుంటేనే కడుపు నిండే రైతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. 2013 భూ సేకరణ చట్టం ద్వారా ఇతర చోట్ల భూములను కొని అందించడంతోపాటు టెక్స్‌టైల్ పార్క్‌లో ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, అఖిల పక్షం నాయకులు మోర్తాల చందర్‌రావు, డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, తీగల రవీందర్‌గౌడ్, ఎం.చుక్కయ్య, బీరం రాములు, మొలుగూరి శ్రీనివాస్, కోడూరి శ్రీనివాస్‌రావు, బొమ్మ రవి, సోమిడి శ్రీనివాస్, జక్క చేరాలు, కోటేశ్వర్, వేణు, అనిల్, శర్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

నాబార్డు బ్యాంకు సీఈవో వెంకన్న



సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు సీఈవో వెంకన్న

చెన్నారావుపేట: రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు బ్యాంకు సీఈవో వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శ్రీరామ రైతు క్లబ్ రైతులకు నాబార్డు బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంఘాలను ఏర్పాటు చేసుకొని ఐక్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. బ్యాంకుల్లో రైతులందరు కేవలం డబ్బులు వేయటంతోనే కాకుండ సాధరణ బీమాను చేసుకోవలని సూచించారు. రైతులు భూసార పరీక్షలు చేసుకొని పంటలను సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు క్లబ్ అధ్యక్షుడు పర్శ కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు కుండె కుమార్, కోశాధికారి దొంతి సతీష్, అడుప సత్తయ్య, ముల్క ఐలయ్య, వడ్లకొండ శ్రీనువాస్ పాల్గొన్నారు.


సెల్‌ఫోన్ దొంగ అరెస్ట్‌ను చూపిస్తున్న సీఐ వెంకటరత్నం

సెల్‌ఫోన్ దొంగ అరెస్ట్

గిర్మాజిపేట (వరంగల్ అర్బన్) : భువనేశ్వర్ నుంచి ఈ నెల 12న ముంబై వెళ్తున్న హౌరా ఎక్స్‌ప్రెస్‌లో సెల్‌ఫోన్ చోరీ చేసిన కడెం రాజును బుధవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో అరెస్ట్ చేసినట్లు వరంగల్ జీఆర్‌పీ సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపారు. వరంగల్ జీఆర్‌పీ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ వెంకరత్నం మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు చెందిన సయ్యద్ నౌమన్ అహ్మద్ ఈ నెల 12న మహబూబాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు హౌరా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తుండగా అతడి సెల్‌ఫోన్‌ను కడెం రాజు చోరీ చేసినట్లు చెప్పారు. అహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేయగా కడెం రాజు సెల్‌ఫోన్ దొంగిలించినట్లు నిర్ధారణ అయిందన్నారు. ఈ మేరకు రాజును అరెస్ట్ చేసి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రైల్వేకోర్టులో హాజరుపరుచగా రిమాండ్‌కు వరంగల్ కేంద్రకారాగారానికి తరలించినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై ఎస్.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, జితేందర్ పాల్గొన్నారు.

అనుమానాస్పద మహిళను పోలీసులకు అప్పగింత

ఖానాపురం : అనుమానాస్పదంగా సంచరిస్తున్న అపరిచిత మహిళను పోలీసులకు అప్పగించిన సంఘటన బుధవారం మండలంలోని బుధరావుపేట గ్రామంలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ కొత్తవాడకు చెందిన దేవులపల్లి రాధగా పేర్కొంటున్న అపరిచిత మహిళ గ్రామంలో అనుమానస్పదంగా సంచరిస్తుంది. ఈ క్రమంలో ఓ ముస్లిం మహిళ ఇంటి వద్ద దప్పిక కోసం మంచినీళ్లు అడిగి ఆమె నీరు తేవడానికి వెళ్లగా అక్కడే ఉన్న బాలుడిని పట్టుకోవడానికి యత్నించింది. వెంటనే ముస్లిం మహిళ కేకలు వేయడంతో గ్రామస్థులు ఆ మహిళను నిర్భందించి గ్రామపంచాయతీ కార్యాలయంలో బందించారు. గ్రామస్థులు మహిళను విచారించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పిల్ల వాడిని కిడ్నాప్ చేయడానికే మహిళ యత్నిస్తుందని భావించి పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్సై కుమారస్వామి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మహిళను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు తెలిపారు.


మహిళను వాహనంలో స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

విషజ్వరంతో చిన్నారి మృతి


మృతి చెందిన చిన్నారి

నర్సంపేట టౌన్ : మండలంలోని ఇటుకాలపల్లిలో మూడు నెలల చిన్నారి విషజ్వరంతో మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన గోనె విజేత-నాగరాజు దంపతుల మూడు నెలల కూతురు వారం రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. రెండు రోజుల క్రితం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

కేజీవీల్ ట్రాక్టర్‌ను సీజ్ చేసిన పోలీసులు

నెక్కొండ: మండలంలోని చంద్రగొండ గ్రామంలో బీటీ రోడ్డుపై కేజీవీల్స్‌తో వెలుతున్న ట్రాక్టర్‌ను బుధవారం ఎస్సై సాయన్న సీజ్‌చేసి డ్రైవర్ విజెందర్‌పై కేసు నమోదుచేసినట్లు చేసినట్లు తెలిపారు. కేజీవీల్స్‌తో బీటీ రోడ్లపై వెళ్లడం వల్ల రోడ్లు దెబ్బతింటాయని అందువల్ల కేజీవీల్స్‌తో వెళ్లవద్దని ట్రాక్టర్ యాజమానులను హెచ్చరించామని అన్నారు.


కేజీ వీల్ ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామార్శ

నెక్కొండ: మండల కేంద్రంలో ఆనారోగ్యంతో మృతి చెందిన బైరు సాయిలు కుటుంబ సభ్యులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం పరమర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే మండలంలోని గొల్లపల్లికి చెందిన యువకుడు దేశబోయిన శివకుమార్ ఈ నెల 15న రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిగా మృతుడి తండ్రి సమ్మయ్యను పరమార్శించి ఆర్థిక సాయంం అందించారు. కార్యక్రమంలో కొమ్ము రమేశ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కాడబోయిన హైమారమేశ్ పాల్గొన్నారు.

మినీ లోకం


అదేం సాహసం కాదు....
మందు ఎక్కువై డోర్‌తీసి దూకేశాడు!

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు రవళి


విద్యార్థిని రవళి

ఖానాపురం : రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బుడిగె రవళి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం దూలం రాజేందర్, పీఈటీ స్వప్న తెలిపారు. ఈ నెల 3న హన్మకొండలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ సెలక్షన్‌లో పాల్గొని ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 19నుంచి వర్ధన్నపేటలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో పాల్గొననున్న రవళిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ పోటీల్లో కూడా విజయం సాధించాలన్నారు.

గట్టికల్‌లో గ్యాస్ పేలి ఇంట్లో మంటలు

రాయపర్తి : మండలంలోని గట్టికల్ గ్రామంలో గ్యాస్ పేలి ఇంట్లో మంటలు అంటుకున్న సంఘటన బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దొనగాని కిష్టయ్య ఇంట్లో రాత్రి రెగ్యులేటర్ వద్ద గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీంతో కిష్టయ్య కుటుంబసభ్యులు ఇంట్లో నుంచి బయటకు వచ్చారు. విద్యుత్ సరఫరా అవడంతో మంటలు ఎక్కువై ఇల్లు కాలిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు కాలిపోవడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

వర్ధన్నపేట : కుటుంబ తగాదాలతో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని ఇల్లంద గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన చిప్ప మధు(25) వ్యవసాయ, కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో కుటుంబ ఆస్థి విషయమై తన తల్లితో ఘర్షణ పడ్డాడు. అనంతరం మనస్థాపం చెంది ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. స్థానికులు వెంటనే గమనించి మంటలను చల్లార్చారు. కాని అప్పటికే శరీరమంతా మంటలు వ్యాపించి కాలిపోయింది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఆంధ్రజ్యోతి
4
నర్సంపేట
గురువారం 17 ఆగస్టు 2017
●వరంగల్ రూరల్
నర్సంపేట | చెన్నారావుపేట | దుగ్గొండి | నల్లబెల్లి | ఖానాపురం | నెక్కొండ

'నేరెళ్ల ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలి'

నర్సంపేట టౌన్ : నేరెళ్ల ఉద్యమకారులపై బనాయించిన కేసులను ప్రభుత్వం భేషరతుగా ఎత్తివేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి డిమాండ్ చేశారు. నర్సంపేటలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరెళ్ల ఉద్యమకారులపై దాడి చేసిన పోలీస్ అధికారులపై హత్యాయత్నం, అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై ప్రభుత్వం పోలీసులచే దాడులు చేయించడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భారతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూంల కోసం స్థల పరిశీలన



కాంట్రాక్టర్ సురేష్‌తో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : నగరపంచాయతీ పరిధిలోని సర్వాపురం శివారులో డబుల్ బెడ్‌రూంల కోసం అధికారులు గుర్తించిన స్థలాన్ని బుధవారం అధికారులతో కలిసి సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం ఒకే చోట 960 డబుల్ బెడ్‌రూంలను నిర్మించడానికి సర్వాపురం సమీపంలో 24ఎకరాల స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపారు. త్వరలో టెండర్లను ప్రభుత్వం ప్రకటించనుంది. ఈనేపథ్యంలో భూపాలపల్లిలో డబుల్ బెడ్‌రూంల కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్ సురేష్ నర్సంపేటలో డబుల్ బెడ్‌రూంల కోసం గుర్తించిన స్థలం పరిశీలించడానికి పెద్దితో కలిసి వచ్చారు. కాంట్రాక్టర్ డబుల్ బెడ్‌రూంల నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉందని పేర్కొన్నట్లు పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణ గౌడ్, కమిషనర్ మల్లిఖార్జునస్వామి, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు నర్సయ్య, మందుల శ్రీనివాస్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, కిషన్, మండల శ్రీనివాస్, కుమారస్వామి, సాంబయ్యగౌడ్, మురళి, కామగోని శ్రీనివాస్, జ్ఞాన సాగర్‌గౌడ్, భారతి, యువరాజ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రోడ్డుపై సంత.. ప్రజలకు చింత..

☆ రహదారిపై సంతతో ప్రమాదాలు
☆ వర్షంతో ఇబ్బందులు పడుతున్న విక్రయదారులు, కొనుగోలుదారులు
☆ కూరగాయల మార్కెట్ స్థలంలోకి మార్చాలని స్థానికుల డిమాండ్

■ నర్సంపేట టౌన్

గ్రామ పంచాయతీ స్థాయి నుంచి నగర పంచాయతీ స్థాయికి ఎదిగినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో పట్టణంలో ప్రతీ ఆదివారం జరిగే వారాంతపు సంత రోడ్డుపైనే నిర్వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా రోడ్డు మీదనే కొనసా



వర్షంలో తడుస్తున్న వినియోగదారులు



రోడ్డుకిరువైపులా నిర్వహిస్తున్న సంత

గడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొందరు మృత్యువాతకు గురికాగా మరి కొందరు గాయాలపైన సంఘటనలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ రోడ్డుపై సంతను నిర్వహించకుండా చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారు. పట్టణంలోని మాధన్నపేట కాలువ సమీపంలోని కూరగాయల మార్కెట్ (రైతు బజారు)ఆవరణలో విశాలమైన స్థలం ఉంది. ఈ స్థలంలో ప్రతీ ఏటా బతుకమ్మ, దసరా, వేడుకలు మాత్రమే జరుగుతాయి. రోడ్డుమీద సంతను దూరం చేసి ఈ స్థలంలో ప్రతీ ఆదివారం జరిగే వారాంతపు సంతను కూరగాయల మార్కెట్ ఆవరణలో జరిగేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఆదివారం ఉదయం కురిసిన వర్షంతో చిరువ్యాపారులు, కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు తదితర వ్యాపారాలను వర్షంలో జరుపుకోవాల్సిన దుస్థితులను ఎదుర్కొన్నారు. సంతలో రోడ్డుపై నీరు నిలిచి బురదగా మారడంతో అటు వ్యాపారులు, ఇటు కొనుగోలుదారులు పడ్డ ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉన్నాయి. రోడ్డుపై ప్రతీ ఆదివారం జరిగే వారాంతపు సంతను కూరగాయల మార్కెట్ ఆవరణలో నిర్వహించేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని, ఎండకు వానకు రక్షణ కల్పించే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు. అలాగే రోడ్డుపై సంతను నిర్వహించకుండా, ప్రమాదాలు జరుగకుండా, వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



రక్షణగా గొడుగుతో వ్యాపారులు

'సెప్టెంబర్ 17ను విమోచన దినంగా పాటించాలి'

దుగ్గొండి : సెప్టెంబర్ 17ను ప్రభుత్వం విమోచన దినంగా పాటించాలని బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ పున్నం చందర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడే మేకల రాజవీరు మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి వస్తే విమోచన దినంగా ప్రకటిస్తానని అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి ఉత్సవాలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుసాని రమేశ్, మండల అధ్యక్షుడు బురుగు సుభాష్‌గౌడ్, దూలం తిరుమలేశ్, కొత్తపల్లి రమేశ్, శశిధర్‌రెడ్డి, దూడయ్య, నవీన్, కోటి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



డీటీ పున్నంచందర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

'మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజించాలి'



నర్సంపేటలోని బాలికొన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఆర్డీవో

నర్సంపేట : పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే ప్లాస్టర్ ఆఫ్ వినాయక విగ్రహాలను వినియోగించకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని నర్సంపేట ఆర్డీవో రవి అన్నారు. పట్టణంలోని బాలికొన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి అధ్యక్షతన మట్టి విగ్రహాల వినియోగంపై నేషనల్ గ్రీన్‌కోర్ ప్రతినిధుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయుల్లో ఐక్యతను పెంపొందించడానికి బాలగంగాధర్ తిలక్ వినాయక చవితి ఉత్సవాలను ఆనాడు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలంతా ఒక చోట చేరి వినాయక విగ్రహం వద్ద పూజలు చేసి భక్తి ప్రవర్తనను అలవర్చుకోవడానికి ఆయన చేసిన కృషి నేడు నిర్వీర్యమవుతుందన్నారు. గత కొన్నేళ్ల క్రితం గ్రామ నడికూడలిలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి గ్రామస్తులంతా ఒకే చోట నవరాత్రి ఉత్సవాలను నిర్వహించేవారన్నారు. నేడు ఒకరికి పోటీగా ఒకరు వీధివీధిన విగ్రహాలను ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన రంగుల విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయడం వల్ల జలాశయాల్లోని నీరు కలుషితమవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లకుండా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే ఉత్సవ కమిటీలు మట్టి విగ్రహాలను కొనుగోలు చేసి ప్రతిష్టించి పూజించాలని ఆర్డీవో కోరారు. ఈకార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంప్యూటర్, రిఫ్రిజిరేటర్‌ల బహూకరణ



గురిజాల పాఠశాలకు కంప్యూటర్, రిఫ్రిజిరేటర్‌ను బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

చెన్నారావుపేట : మండలంలోని గురిజాల ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాలకు కంప్యూటర్, రిఫ్రిజిరేటర్‌ను బహూకరించారు. ఇదే పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు దౌడు రాంబాబు ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్‌ను, హైస్కూల్‌కు రిఫ్రిజిరేటర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాంచర్‌రావు, సరితబాయి, ఎస్‌ఎంసీ చైర్మన్ కొమ్మరవి, అశోకచారి, మడిపెద్ది రాములు, గాదె సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఓపెన్ అడ్మిషన్లు

నెక్కొండ : ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ ఆడ్మిషన్లు 17 నుంచి సెప్టెంబర్ 14వ తేది వరకు జరుగుతాయని అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ వి.రత్నమాల, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ రమణ బుధవారం తెలిపారు. పదవ తరగతిలో ప్రవేశానికి ఎలాంటి విద్యార్హతలు లేకున్నా 14 సంవత్సరాల వయస్సు కల్గి ఉండి, ఆధార్, పుట్టిన తేది, కుల ధ్రువీకరణ పత్రంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్‌లో ప్రవేశానికి పదవ తరగతి పాసయి ఉండాలన్నారు. నెక్కొండ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన అధ్యయన కేంద్రంలో పూర్తి వివరాలను అభ్యర్థులు తెలుసుకోవచ్చన్నారు.

వీఆర్‌వోల మండల కమిటీ ఎన్నిక

నెక్కొండ : వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడిగా చిరుతల సంపత్, ఉపాధ్యక్షుడిగా శీలం రాజు, ప్రధానకార్యదర్శిగా అల్లె రమేశ్‌బాబు, కోశాధికారిగా మహమ్మద్ అలీం, సభ్యులుగా ఆంజనేయులు, రవీందర్‌రావు, శేషగిరిరావు, రమేశ్, యాకయ్య, వెంకన్న, మధుసూదన్, ఎల్లయ్య, నాగార్జున్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి'

నెక్కొండ : నిజామ్ నవాబుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గౌడ కులస్థుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయ్‌పాపన్న గౌడ్ 367 జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గోపా నెక్కొండ మండలం అధ్యక్షుడు కారింగుల సురేష్‌గౌడ్ కోరారు. పేద ప్రజల కోసం అనేక పోరాటలను జరిపిన పాపన్న సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధకరమన్నారు. పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బాండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

డాక్టర్ విజయ్‌కుమార్ మృతదేహానికి నివాళులు

నర్సంపేట టౌన్ : మాజీ ఎమ్మెల్యే ఓంకార్ తనయుడు డాక్టర్ విజయ్‌కుమార్ పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో బుధవారం అంత్యక్రియలు జరిగియి. నర్సంపేటకు చెందిన ఎంసీపీఐ(యూ) నాయకులు వెళ్లి విజయ్‌కుమార్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారిలో రాజమౌళి, మాషూక్, సందీప్, లక్ష్మీనారాయణ, రాజిరెడ్డి, సునిత, సమ్మక్క ఉన్నారు.

పత్తిలో తెగుళ్ల నివారణకు వ్యవసాయాధికారుల సూచన

ఖానాపురం : మండలంలోని రంగాపురం, కొత్తూరు గ్రామాల్లోని పత్తిపంట క్షేత్రాలను బుధవారం వ్యవసాయాధికారి సంధ్య, శ్యామ్ పరిశీలించారు. పత్తిలో పిండినల్లి నివారణకు ప్రిఫోనిల్ ఒక లీటర్ నీటిలో 2మి.లీ, తెల్లదోమ నివారణకు ఏకరాకు 10చొప్పున పసుపు జిగురు ఎర్రలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 5
గురువారం 17 ఆగస్టు 2017
●వరంగల్ రూరల్
వర్ధన్నపేట నర్సంపేట ZONE

డీలర్లకు ఈ -పాస్ మిషన్ల పంపిణీ

పర్వతగిరి : మండలంలోని ఆయా గ్రామాల రేషన్‌డీలర్లకు ఈ పాస్ మిషన్లను బుధవారం తహసీల్దార్ విజయలక్ష్మి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాస్ యంత్రాలతో సరుకుల పంపిణీలో ఖచ్చితత్వం ఉంటుం దన్నారు. డీలర్లకు ఈపాస్ మిషన్ల వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సెప్టెంబరు నుంచి ఈ పాస్ యంత్రాల ద్వారానే సరుకులను లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయీస్ అధికారులు, డీలర్లు గడ్డం బాబు, జ్యోతి, సామ, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం




సమావేశంలో మాట్లాడుతున్న వెంకటస్వామి

నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కత్తి వెంకటస్వామి

నర్సంపేట : ప్రజాసంక్షేమం కోసం పాటుపడాల్సిన కేసీఆర్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని నర్సం పేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కత్తి వెంకటస్వామి అన్నారు. నర్సంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని విమర్శిం చారు. దళితులకు, దళిత గిరిజనులకు మూడెకరాల భూ పంపిణీ అమ లుకు నోచుకోలేదన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సభకు జనాన్ని తరలించారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో దళిత గిరిజనుల హక్కులు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2019లో టీఆర్ఎస్ ప్రభుత్వం పతనం కావడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. సంస్థాగత ఎన్నికల ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయ డానికి కాంగ్రెస్ అగ్రనాయకులు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొర్ర రాజన్న, బొడిగె శ్రీనివాస్, తాటికి శ్రీనివాస్‌గౌడ్, నమ్ముసాయక్, రాము పాల్గొన్నారు.

బాల వికాస సేవలు ప్రశంసనీయం : జడ్పీటీసీ



వృద్ధులకు మందులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సారంగపాణి

వర్ధన్నపేట : గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బాలవి కాస సంస్థ సేవలు ప్రశంసనీయమని జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి అన్నారు. బుధవారం మండలంలోని కడారిగూడెంలో బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని నిరుపేదల కోసం గ్రామాల్లో ఉచితంగా వైద్య సేవలు అందించడం హర్షణీయమన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన కడారిగూడెం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు వాటర్‌ప్లాంటు, సోలార్‌లైట్లు, వాటర్ ట్యాంకు తదితర సౌక ర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలమ్మ, ఎంపీటీసీ సాంబయ్య, ఆత్మ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, వైద్యులు సుధాకర్, సితాలే చంద్రశేఖర్‌యాదవ్, కొండేటి శ్రీనివాస్, ఉప సర్పంచ్, వార్డుసభ్యులు, బాలవికాస కో-ఆర్డినేటర్లు ఫాతిమా, స్వామి పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో విద్యార్థులకు బహుమతుల ప్రదానం

దుగ్గొండి : మండలకేంద్రంలో బుధ వారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థు లకు వ్యాసరచన, వక్తృత్వ, పేయింటింగ్ ప్రతిభ పోటీలను కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. వక్తృత్వంలో ప్రథమ బహుమతి స్థానిక హైస్కూల్ విద్యార్థి కిరణ్‌కుమార్, ద్వితీయ బహుమతి సోషల్‌వెల్ఫేర్ పాఠ శాల విద్యార్థి బి.చందన, అదే పాఠశాల విద్యార్థి మమత మూడవ బహుమతి పొందారు. వ్యాసరచనలో సోషల్‌వెల్ఫేర్ పాఠశాలకు చెందిన సాయిప్రియ ప్రథమ స్థానం, ద్వితీయ, తృతీయ, స్థానిక హైస్కూల్ విద్యార్థులు కిరణ్‌కుమార్, యాస్మీన్ బహుమతులు గెలుచుకున్నారు. పేయింటింగ్‌లో మైసంపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థి నందిని గెలుపొందగా వారికి ప్రాథమిక ఆరోగ్యాధికారి కొంరయ్య, ఎంఈవో కొంగర ప్రశాంత్, ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందించారు.

'ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో భ్రష్టుపడుతున్న విద్యావ్యవస్థ'



బంజరుపల్లిలో ఉపాధ్యాయుడిని ప్రశ్నిస్తున్న ఎంపీపీ

నెక్కొండ : ఉపాధ్యాయులు విధులపై నిర్లక్ష్యంగా వ్యవహించడంతో విద్యావ్యవస్థ మండలంలో భ్రష్టుపడుతుందడంతో పలువురి విమర్శలకు తావిస్తుందని ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలలను అధికారులతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించడంలేదని ఫిర్యాదు అందడంతో ఉదయం పాఠశాలలను తనిఖీ చేశామన్నారు. తనిఖీల్లో ఉపాధ్యాయులు విధుల్లో ఎంత నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారో తనిఖీలో తేటతెల్లమైందన్నారు. మండలంలోని బంజరుపల్లి పాఠశా లలో నలుగురు ఉపాధ్యాయులు విధులను నిర్వహించాల్సి ఉండగా హెడ్మాస్టర్‌తోపాటు ఇద్దరు ఉపాధ్యాయులు గైర్హాజరయ్యారన్నారు. సదరు హెచ్ఎం ఎంఈవోకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పాఠశాలలో గత విద్యాసంవత్సరం గ్రామంలోని ప్రజాప్రతినిధులు 150 మంది బడీడు పిల్లల్ని చేర్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఉపాధ్యాయుల విధుల నిర్లక్ష్యంతోపాటు వర్గపోరు కారణంగా నేడు పాఠశాలలో ఒక్క విద్యార్థి లేకపోవడం గమనార్హమన్నారు. ఈ గ్రామానికి చెందిన 15మంది విద్యార్థులు సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రుగొండ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లడమే వారి విధులకు నిదర్శనమన్నారు. పనికర, అమీన్‌పేట పాఠశాలల్లో ఆరుగురి ఉపాధ్యాయులకు నలు గురి చొప్పున, నాగారంలో హైస్కూల్‌లో 9మంది ఉపాధ్యాయులకు నలుగురు గైర్హాజరు కావడంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఆయా పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు ముందస్తుగా ఉంచిన సెలవు పత్రాలపై తేదీలను వేయకపోవడంలో ఆంతర్య మేమిటని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయుల గైర్హాజర్ విషయాన్ని కలెక్టర్, డీఈవోలకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సస్పెండ్‌కు డీఈవోకు సిఫార్సు చేయాల్సిందిగా ఎంఈవో రత్నమాలను ఎంపీపీ ఆదేశించారు. తనిఖీలో ఎంపీడీవో కృష్ణప్రసాద్ ఉన్నారు.

ఎస్సీ కాలనీ రోడ్డుపై నాటు వేసి గ్రామస్థుల నిరసన



ఎస్సీ కాలనీలో రోడ్డపై నాటు వేస్తూ నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

చెన్నారావుపేట : మండలంలోని పాత ముగ్గుంపురంలోని ఎస్సీ కాలనీలో బుధవారం బురద రోడ్డపై నాటు వేసి గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వం ఎస్సీ కాలనీలకు సీసీ రోడ్డు మంజూరు చేసినా తమ కాలనీలో రోడ్డు నిర్మించడం లేదన్నారు. వర్షం కురిస్తే కాలనీలో నడవడం కష్టంగా మారిందన్నారు. అధికా రులు, పాలకులు పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మించాలని వారు కోరు తున్నారు. ఈ కార్యక్రమంలో లచ్చమ్మ, కోమల, సారయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లాపై గ్రామాల్లో అవగాహన ర్యాలీలు

వర్ధన్నపేట : ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధులు సంక్రమించకుండా వ్యాక్సినే షన్ చేయించాలని కోరుతూ మండలంలోని నల్లబెల్లి, ఇల్లంద గ్రామాల్లో ప్రభుత్వ పాఠ శాల ఉపాధ్యాయులు, ఆశ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు బుధ వారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ 9 నెలల వయసు నుంచి 17 ఏళ్లలోపు పిల్లలందరికీ వ్యాక్సినేషన్ చేయించాలన్నారు. ప్రజలు చైతన్యవంతమై పిల్లల బంగారు భవిష్యత్‌కు భరోసానివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ముత్యం సంపత్, కుమారస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్ వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



చింతనెక్కొండలో ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు

పర్వతగిరిలో...

పర్వతగిరి : మీజిల్స్, రుబెల్లా టీకాలపై మండలంలోని చింతనెక్కొండ గ్రామంలోని విజ్ఞానభారతి విద్యాలయం ఆధ్వర్యంలో విద్యా ర్థులతో బుధవారం గ్రామంలో ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల కరె స్పాండెంట్ ఆకినపెల్లి సతీష్‌కుమార్ మాట్లా డుతూ తల్లిదండ్రులు తప్పకుండా చిన్నార లకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, కమ లహసన్, రాజు, సరిత, రజిత, సంపత్, దేవేం దర్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో...

రాయపర్తి : మండలకేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులతో మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ, మాన వహారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి పీహెచ్‌సీ హెల్త్ ఆఫీసర్ దేవ్‌సింగ్ మాట్లాడుతూ నేటి(గురువారం) నుంచి టీకాలు వేస్తున్నట్లు, ప్రభుత్వ ప్రైవేటు పాఠ శాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, ఆరోగ్య ఉప కేంద్రాలు, వివిధ ఆస్పత్రుల్లో ఎప్పటికప్పుడు వైద్యులు అందుబాటులో ఉండి వ్యాక్సిన్ వేస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మత్యాస్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ ట్రస్ట్ పట్టు వస్త్రాల పంపిణీ

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లికి చెందిన వడ్డెపల్లి చంద్రమౌళి, సునిత దంపతుల కుమార్తె క్రాంతిభవాని, రంజిత్ కుమార్ వివాహానికి ఎన్‌టీఆర్ ట్రస్ట్ పట్టు వస్త్రాలను బుధ వారం టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బొల్లపల్లి రాము, సతీష్, సంతోష్ నాయక్, సాంబయ్య, కిషన్‌రెడ్డి, ఆరెసుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



పట్టు వస్త్రాలు అందిస్తున్న టీడీపీ నాయకులు



ఏపీ మంత్రిపై చర్యలు తీసుకోవాలి

నంగారభేరి రాష్ట్రప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్

నర్సంపేట టౌన్ : ఎస్సీ, ఎస్టీలను కించపరిచే విధంగా మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగించాలని నంగారభేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ డిమాండ్ చేశారు. నర్సంపేటలోని ఆర్అండ్‌బీ అతిధి గృహంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు ఆదినారాయణరెడ్డికి లేదన్నారు. సమావేశంలో భూక్య జగన్‌నాయక్, శంకర్, బోడ కిరణ్‌సింగ్, వీరన్న, రాజు, రాము పాల్గొన్నారు.

బర్తరఫ్ చేయాలి..

రాయపర్తి : దళితులు శుభ్రంగా ఉండరు, వారికి చదువు కూడా సరిగా రాదు కాని సూపరింటెండెంట్లు అయిపోతారని అవమాన పరుస్తు మాట్లాడిన ఏపీ మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు బూడిద యాకయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా జమ్మలమడుగు ఆస్పత్రిని సందర్శించిన మంత్రి సమావేశంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఆదిరెడ్డి వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో రాజు, రవి, కుమార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామ పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. సుమారు 30 ఏళ్ల క్రితం ప్రగతి యువజన సంఘం వారు వారి సమావేశాల కోసం నిర్మాణం చేపట్టారు. కొంత కాలం తర్వాత పశువైద్యశాల నిర్వహణ కోసం ఇచ్చారు. నిర్మాణం రామన్నకుంట కట్టపై నిర్మించడంతో పునాధి కుంగి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు, స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వీఆర్వో కుటుంబానికి ఆర్థికసాయం

శాయంపేట: ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మండలంలోని తహరాపూర్ వీఆర్వో మహేందర్ కుటుంబాన్ని వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో స్వగ్రామం దామెర మండలం కోగిలవాయిలో పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. వీఆర్వోలందరు పాల్గొన్నారు.

సినిమాలు

● **పరకాల**

జయ డీలక్స్ : జయ జానకీ నాయక
కాకతీయ : నేనే రాజు నేనే మంత్రి
నటరాజ్ : నక్షత్రం

● **నర్సంపేట**


రాంరాజ్: : నక్షత్రం
జయశ్రీ : ఫిదా
అరవింద : గౌతమ్‌నంద

మార్కెట్ ధరలు (16-08-2017)
కూరగాయల ధరలు (10 కిలోలకు)

పేరు	కనిష్ఠ	గరిష్ఠ
టమాట	400	420
పచ్చిమిర్చి	180	200
దేశిచిక్కుడు	400	420
గోరుచిక్కుడు	280	300
క్యాబేజీ	200	220
కంద	360	380
బెండకాయ	200	220
కాకరకాయ	240	260
ఫ్లవర్	400	420
వంకాయ/చెమ్కి	360	380
బిన్నిస్	440	460
క్యారట్ (హైదరాబాద్)	600	620
కీర దోసకాయ	300	320
బీట్‌రూట్	320	340
ఆలుగడ్డ	160	180
చామగడ్డ	320	340
బీరకాయ	320	340
దోసకాయ	200	220
దొండకాయ	300	320
ధాన్యం (100 కిలోలు)		
విజయమసూరి (కొత్త)	--	--
జైశ్రీరాం	--	--
మక్కలు కొత్తవి (వ్యాపారస్తులు)	1458	1556
జనుములు	--	--
ఆవాలు	2650	2650
అనుములు	--	--
మినుములు	--	--
వేరుశనగ(1-4-2014 నుంచి)	2000	4300
కందులు కొత్తవి	3370	4365
పెసర్లు	4003	4703
చిక్కుడు	--	--
సోయాబిన్	--	--
పత్తి (వ్యాపారస్తులు)	4850	5245
జొన్నలు తెల్లవి	--	--
పసుపు (కాడి)	6600	7400
గోల	6300	7000
మిర్చి (జీటీ ఏసీ)	--	--
తేజ	2000	4600
వండర్‌హాట్	1200	2200
యూఎస్ 341 చిల్లీస్	--	--
దీపిక	--	--
మిర్చి (దేశీ)	--	--
మిర్చి (తాలు)	100	1000
పప్పులు		
కంది పప్పు	4900	6000
పెసరపప్పు	5800	6800
మైసూర్ పప్పు	4900	5500
శనిగపప్పు	6000	7300
చక్కెర	1920	2100
ఉల్లగడ్డలు	800	900
బియ్యం		
దొడ్డురకం	1900	2500
విజయమసూరి	4000	4300
స్టీల్, సిమెంట్ ధరలు		
సిమెంట్(బస్తాకు)	320	330
స్టీల్(వైజాగ్)	4400	4550
టిఎంటి	3550	3650
నూనెలు కిలో..		
పల్లినూనె	95.00	100.00
పామోలిన్	58.00	60.00
కాటన్‌సీడ్	59.00	60.00
రైస్‌బ్రాన్	75.00	77.00
నువ్వులనూనె	110.00	115.00
కొబ్బరినూనె	160.00	165.00
గోల్డ్‌డ్రాప్ ప్యాకెట్	85.00	89.00
పామోలిన్ ప్యాకెట్	60.00	62.00
కర్నూల్ ప్యాకెట్	115.00	120.00
బులియన్ మార్కెట్ (10 గ్రాములు)		
బంగారం	30,000	
వెండి	40.500	
ధరలు		
నెక్ ధర 100 కోడిగుడ్లకు		రూ.315

- వరంగల్ టౌన్

దినఫలాలు




అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డ్రగ్స్ మాఫియాపై విచారణ కొనసాగుతోంది

11 మందికి చార్జీషీటు ఇవ్వనున్నాం

ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్

కలెక్టరేట్ (వరంగల్ అర్బన్) : తెలుగు సినీ ఇండస్ట్రీని కుదిపేసిన డ్రగ్స్ మాఫియాపై విచారణ కొనసాగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. వరంగల్ అర్బన్ జిల్లాకు బుధవారం వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 11మందిపై కేసులు పెట్టామని, 22మందిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.ఇంకా అనుమానితులను పిలిచి విచారిస్తున్నామని చెప్పారు. ఈ కేసుతో సంబంధం ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తున్నామని వివరించారు. వారానికి ఒక కేసు చొప్పున ఆధారాలు సేకరిస్తున్నామన్నారు. పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం నవంబర్ చివరిలో గాని డిసెంబర్ 15వ తేదీ నాటికి 11మందిపై చార్జీషీట్ సిద్ధం చేస్తామని ఆయన వివరించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో డ్రగ్స్, గుడుంబాను వందశాతం కట్టడి చేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్‌ను గుడుంబా రహిత జిల్లాగా మారుస్తామని అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. గుడుంబా వృత్తి వీడిన 1090 మందిని గుర్తించి పునరావాస చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో రాష్ట్రంలోనే వరంగల్ రూరల్ జిల్లా అగ్రస్థానంలో ఉండగా వరంగల్ అర్బన్, జనగామ జిల్లాలు గుడుంబాను వంద శాతం నియంత్రించగలిగాయన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్టోబర్ 1, 2015 నాటికి గుడుంబా ప్రభావిత గ్రామాలు 699 ఉండగా ఈ రోజు వరకు 640గ్రామాల్లో పూర్తి స్థాయిలో నియంత్రించినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే 7,966 గుడుంబా కేసులను గుర్తించగా, వాటి ద్వారా 6,979 మందిని అరెస్టు చేశామన్నారు. 62,696 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేయగా, 7,53,494 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అకున్ సభార్వాల్

గుడుంబా రహిత జిల్లాగా మారుస్తాం

గంజాయి రవాణాను నిర్మూలించాలి

ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్



అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అకున్ సబర్వాల్

కలెక్టరేట్ (వరంగల్ అర్బన్) : ఉమ్మడి వరంగల్‌ను గుడుంబా రహిత జిల్లాగా మారుస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. ఇప్పటికే 98 శాతం గుడుంబా తయారీ, రవాణా, సరఫరా నియంత్రించామని అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లాకు బుధవారం వచ్చిన ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలీస్‌స్టేషన్లవారీగా గుడుంబానియంత్రణ వివరాలు తెలుసుకున్నారు. బెల్లం రవాణాపై అడుగగా అధికారులు జిల్లాలో ఎక్కువగా లేదన్నారు.

ఈసందర్భంగా అకున్ సబర్వాల్ మాట్లాడుతూ వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 75మండలాలు, 1,398 గ్రామాలు, 11ఎక్సైజ్ స్టేషన్‌లు ఉన్నాయని తెలిపారు. 252 రిటైల్ మద్యం దుకాణాలు, 103 బార్‌లు ఉన్నట్లు చెప్పారు. అలాగే వీటి నియంత్రణకు 272 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. నిరంతరం తనిఖీలు నిర్వహించి గుడుంబాను వంద శాతం నిర్మూలించాలన్నారు. గుడుంబా అమ్ముతున్న 7,534 మంది బైడోవర్, 226 మందిపై బ్రీచ్ కేసులు, ఆరుగురిపై పీడీ యాక్టు ప్రయోగించినట్లు ఎక్సైజ్ అధికారులు అకున్ సబర్వాల్‌కు తెలిపారు. ఇందుకు స్పందించిన ఆయన మాట్లాడుతూ గంజాయి రైళ్లలో ఎక్కువ రవాణా అవుతున్నట్లు దృష్టికి వచ్చిందని, రైల్వే అధికారులను సమన్వయ పర్చుకుని కట్టడి చేయాలన్నారు. అలాగే గుడుంబా బాధిత కుటుంబాలకు ఉపాధి కల్పించాలని సూచించారు.

అవగాహన కల్పించాలి..

